తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

నిజం.. నిర్భయంగా

హైదరాబాద్ | గురువారం 19-02-2026 పేజీలు 8 /aksharagalam.com సంపుటి : 14 సంచిక : 2 వెల : 3/-


రారండి.. కేరళ



# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

- నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...
- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో రేవంత్ రెడ్డి




*గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తు న్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.*

**ముంబయి:** పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం÷-ర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి, ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని

మిగతా 2లో



# బాల్క సుమన్ అరెస్టు

## క్యాతనపల్లిలో ఉద్రిక్తత

**మందమర్రి పట్టణం:** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉద్రిక్తత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఇంటి చుట్టూ భారీగా పోలీసులు మోహరించారు. అనంతరం ఆయనను అరెస్టు చేశారు. పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్న కార్యకర్తలు అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అరెస్టు అనంతరం బాల్క సుమన్‌ను శ్రీరాంపూర్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. పోలీసులపై దౌర్జన్యం చేశారని,

మిగతా 2లో

# కాంగ్రెస్ మార్క్ కబ్జా రాజకీయం

- క్యాతనపల్లిలో ప్రజాస్వామ్య హననం
- ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్న సర్కార్
- ఎన్నికను శాసించడం రాజ్యాంగ విరుద్ధం
- బాల్క సుమన్ అక్రమ అరెస్ట్ దుర్మార్గం
- తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట: హరీశ్



*రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ కబ్జా రాజకీయం నడుస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. క్యాతనపల్లిలో ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి దళితనేత గొంతునొక్కుతున్నదని నిప్పులు చెరిగారు.*

**హైదరాబాద్:** బడుగు బలహీనవర్గాల గొంతుకగా ఉన్న దళితనేతను నోటీసు ఇవ్వకుండా, పోలీసులను ఉసిగొల్పి బందిపోటు మాదిరిగా అరెస్ట్ చేశారని, ఇది రేవంత్ సర్కార్ పిరికిపంద చర్యకు నిదర్శనమని తూర్పారబట్టారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన మంత్రి వివేక్ క్యాతనపల్లిలో ఎన్నిక ప్రక్రియను శాసిస్తూ

మిగతా 2లో

# జైలు నుంచి ఐబొమ్మ రవి విడుదల

*తెలంగాణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. చంచల్‌గూడా జైలు నుంచి ఐబొమ్మ రవి విడుదలయ్యాడు. హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఐబొమ్మ రవి కాసేపటి క్రితమే జైలు నుంచి విడుదల అయ్యాడు. సినిమాల పైరసీ కేసులో నవంబర్ 16వ తేదీన ఐబొమ్మ రవిని పోలీసులు అరెస్ట్ చేశారు.*

**హైదరాబాద్:** సుమారు 90 రోజులపాటు రవి జైలులోనే ఉన్నాడు. తాజాగా 12 షరతులతో కూడిన బెయిల్ కోర్టు ఇవ్వడంతో రవి విడుదల అయ్యాడు. ఈ సందర్భంగా పాస్‌పోర్ట్ సరెండర్ చేయడంతో పాటు ప్రతీరోజు సీసీఎస్ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. దేశ విడిచి వెళ్లొద్దని తెలిపింది. ఇంటర్నెట్ వినియోగించుకోవాలంటే పోలీసుల అనుమతి తప్పని సరి చేసింది. అయితే, ఐబొమ్మ రవిపై సైబర్ క్రైమ్ పోలీసులు ఐదు

మిగతా 2లో





## అట్రాసిటీ బాధితులకు ఇళ్ల పంపిణీ

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నేరాలపై మంత్రి అడ్లూరి..సమీక్ష

**హైదరాబాద్:** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు మంత్రి అడ్లూరి. లక్ష్మణ కుమార్ ఇళ్ల ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం మల్కాజ్గిరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక నేరాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులకు మంత్రి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం బాధితులకు దళిత, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు, న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరిస్తూ వారికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం బాసటగా నిలుస్తుందని మంత్రి శ్రీ లక్ష్మణ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ బాధితులకు తగు న్యాయం చేసేలా చొరవ తీసుకోవాలని మంత్రి కోరారు.అనుకోకుండా దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరిగినప్పుడు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని అన్నారు. కేవలం డబుల్ బెడ్ రూమ్ లతో కాకుండా సంక్షేమ శాఖ ద్వారా బాధితులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రుణాలతో పాటు ఇతర సహాయం, సబ్సిడీ పరంగా అందించేందుకు, జీవనోపాధి కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. కనుండి బాధితులకు ఎలాంటి ఆలస్యం జరగకుండా టైం బౌండ్ ప్రోగ్రాం రూపొందించుకొని

మిగతా 2లో

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు.*

2



# 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్




- దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే
- తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం
- బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు

2

*తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు.*

# ఎన్నికల్లో అధికార దుర్వినియోగం




- రాష్ట్రంలో యథేచ్ఛగా ప్రజాస్వామ్య హననం
- పోలీసుల అండతో హస్తం అరాచకం
- రామగుండంలో ఎన్నిక తీరుపై ఎన్నికల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

**హైదరాబాద్:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యథేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వా త తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఆందోళన వ్యక్తంచేశారు. తెలంగాణ

మిగతా 2లో

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

- విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి

2

*రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి.*





# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

- తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం
- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి


2

*తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు.*

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

మొదటి పేజి తరువాయి

గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా



వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఽూతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్:** మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్దిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

**హైదరాబాద్:** బుధవారం హైటెక్స్ లో 'బయో ఏషియా 2026' సదస్సులో భాగంగా 'తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం' పేరిట నిర్వహించిన ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వామ్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మన్నారు.

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

**హైదరాబాద్:** ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపధ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు.

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

**హైదరాబాద్:** సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ పక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

# కాంగ్రెస్ మార్క్ కబ్జా రాజకీయం

మొదటి పేజి తరువాయి

ప్రజాతీర్పును కాలరాస్తున్నారని బుధవారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. అక్కడ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తూ స్పష్టమైన తీర్పు ఇచ్చారని, కానీ కాంగ్రెస్ అడ్డదారిలో గెలిచేందుకు యత్నిస్తున్నదని విమర్శించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన రిటర్నింగ్ అధికారులు, పోలీసులు కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం దురదృష్టకరమని వాపోయారు. వారు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ విలువల పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా పోలీసు యంత్రాంగం**

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిందని కేటీఆర్ విమర్శించారు. విధినిర్వహణను పక్కనబెట్టి అధికారపార్టీకి వంతపాడటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. క్యాతనపల్లిలో ప్రజాతీర్పును అపహాస్యం చేస్తూ బీఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థులను కిడ్నాప్ చేయడం, అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వందల మంది ఖాకీల అండతో క్యాతనపల్లిలో మంత్రి వివేక్ అరాచకాలకు పాల్పడుతున్నారని, ఎన్నిక ప్రక్రియలో అక్రమాలపై ప్రశ్నించిన బాల్క సుమన్‌పై అక్రమ కేసులు పెట్టి వేధించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. బాల్కసుమన్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నేతలు, కార్యకర్తలపై వేధింపులను ఆపాలని పోలీసులను డిమాండ్ చేశారు. లేదంటే ఇప్పుడు అధికార పార్టీ, ముఖ్యమంత్రి, మంత్రి అడుగులకు మడుగులొత్తుతూ రాజ్యాంగ విలువలను మంటగలుపుతున్న ప్రతి ఒక్క పోలీసు అధికారి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని విమర్శించారు. తొర్రూరు, జనగామ, జహీరాబాద్, క్యాతనపల్లిలో జరిగిన ఘటనలను చూస్తుంటే అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నదా? అనే అనుమానాలు కలుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఓట్లేసి గెలిపించిన కౌన్సిలర్లను అధికార కాంగ్రెస్ నేతలు సంతలో పశువుల కన్నా అధ్వానంగా కొనుగోలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. దొరకని, ప్రలోభాలకు లొంగని వారిని పోలీసులతో కిడ్నాప్ చేయించి అరాచకపర్వాన్ని పరాకాష్టకు చేర్చారని ధ్వజమెత్తారు.

**అరెస్టులతో గొంతు నొక్కలేరు**

అక్రమ అరెస్టులతో తమ గొంతునొక్కలేరని..ప్రజాస్వామ్య హననానికి వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటాన్ని ఆపలేరని కేటీఆర్ తేల్చిచెప్పారు. జనగామలో ఒక దళిత మహిళా ప్రజాప్రతినిధిపై కాంగ్రెస్ గూండాలు అధికారుల ముందే దాడులు చేస్తున్నా రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని ఆక్షేపించారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధుల పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన బాల్క సుమన్, బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ వెంటనే జోక్యం చేసుకొని మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన అక్రమాలు, కాంగ్రెస్ సాగించిన దమనకాండపై విచారణ జరిపించాలని విజ్ఞప్తిచేశారు. అధికార పార్టీ మెప్పు కోసం చట్టాన్ని అతిక్రమిస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ సర్కార్ రాక్షస పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

**దళిత కౌన్సిలర్‌పై దాడి దుర్మార్గం**

జనగామలో బీఆర్ఎస్‌కు మద్దతుగా చేతెత్తిన దళిత మహిళా కౌన్సిలర్‌పై రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తెలంగాణ సమాజం కండ్లారా చూసిందని హరీశ్ పేర్కొన్నారు. తమ కండ్లెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కండ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోకపోవడం దుర్మార్గమని ఆక్షేపించారు. రక్షించాల్సిన పోలీసులు నిస్సిగ్గుగా కాంగ్రెస్ గూండాలకు కొమ్ముకాయడం కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు పతనమైపోతున్న తీరుకు నిదర్శనమని స్పష్టంచేశారు.ఒక్క క్యాతనపల్లిలోనే కాదు తొర్రూరు, జనగామ, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతిచోటా ప్రజాతీర్పును పరిహసిస్తూ చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్టే, రాజకీయ పీఠాలను సైతం కబ్జా చేస్తున్నారని విరుచుకుపడ్డారు. బాల్క సుమన్‌ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతనపల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ఎన్నికల సంఘంపై ఉన్నదని తేల్చిచెప్పారు. చట్టపరిధిలో చైర్మన్ ఎన్నిక జరిపించాలని డిమాండ్ చేశారు.

**బాల్క సుమన్‌ను విడుదల చేయాలి : హరీశ్**

క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, దురహంకార చర్యలను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే, దళిత నేత బాల్క సుమన్ అరెస్ట్ శోచనీయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఖండించారు. క్యాతనపల్లిలో బీఆర్ఎస్ పూర్తి మెజారిటీ సాధించినా కాంగ్రెస్ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరును చూసి యావత్ తెలంగాణ సమాజం అసహ్యించుకుంటున్నదని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార, పోలీసు, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని అభివర్ణించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ గూండాగిరీ రాజ్యమేలుతున్నదని నిప్పులు చెరిగారు. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మురుగు రాజకీయాల వాసన కమ్ముకున్నదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. హంగ్ వచ్చిన చోట్ల ప్రతిపక్ష అభ్యర్థులను సంత బేరం చేస్తూ, కిడ్నాప్‌లకు తెగబడుతూ ప్రజాతీర్పును కాలరాస్తున్న తీరు దుర్మార్గమని ధ్వజమెత్తారు.

## మొదటి పేజి తరువాయి

### బాల్క సుమన్ అరెస్టు

విధులను అడ్డుకున్నారని మంగళవారం బాల్క సుమన్‌పై కేసు నమోదైంది. ఈ క్రమంలోనే అరెస్టు చేసేందుకు పోలీసులు ఆయన ఇంటికి వచ్చారు. అరెస్టుకు సహకరించాలని కోరారు. అయితే.. కార్యకర్తలు అడ్డుకోవడంతో.. బాల్క సుమన్‌ను బలవంతంగా పోలీసులు అక్కడి నుంచి మోసుకెళ్లారు.

**అరెస్టును ఖండించిన కేటీఆర్..**

బాల్క సుమన్ అరెస్టును ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముందస్తు నోటీసులు లేకుండా అరెస్టు చేశారని ఆరోపించారు. క్యాతనపల్లి ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియను మంత్రి వివేక్ శాసిస్తున్నారని మండిపడ్డారు. బాల్క సుమన్ అరెస్టు.. కాంగ్రెస్ అప్రజాస్వామిక చర్య అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. క్యాతనపల్లిలో బీఆర్ఎస్‌కు పూర్తి మెజార్టీ వచ్చిందని.. ఛైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు.

### జైలు నుంచి ఐబొమ్మ రవి విడుదల

కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా,ఇమ్మడి రవి విచారణలో పలు కీలక విషయాలు బయటపడుతున్న సంగతి తెలిసిందే. ప్రహ్లాద్‌తో పాటు మరో ఇద్దరి పేర్లు, వివరాలతో రవి నకిలీ గుర్తింపు కార్డులు పొందినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు నిర్ధారించారు. వెల్లెల ప్రహ్లాద్ కుమార్‌తో పాటు అంజయ్య, కాళీప్రసాద్ పేర్లు, వివరాలు వాడి ఐబొమ్మ రవి తన బ్యాంక్ అకౌంట్లతో పాటు ఇతర గుర్తింపు కార్డులు పొందినట్లు తేలింది. గతంలో రవి అమీర్‌పేట్‌లోని హాస్టల్లో ఉన్నప్పుడు ప్రహ్లాద్‌తో పరిచయమైంది. కడప జిల్లాకు చెందిన ప్రహ్లాద్ 2017లో అమీర్‌పేటలోని హాస్టల్ రూమ్‌లో రవితో కలిసి ఉన్నాడు. ఆ సమయంలో ప్రహ్లాద్‌కు సంబంధించిన పదో తరగతి మార్కుల లిస్టు, ఆధార్ కార్డు కలర్ జిరాక్సులు తీసుకున్నాడు. ఆపై వాటిని వాడి ప్రహ్లాద్ పేరుతోనే డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు తీసుకుని వీటి ఆధారంగా బ్యాంక్ అకౌంట్ తెరిచాడు. కరీంనగర్‌కు చెందిన అంజయ్య పేరుతోనూ రవి నకిలీ గుర్తింపుకార్డులు తయారు చేశాడు. ఇతడితో పాటు తన పదో తరగతి క్లాస్‌మేట్ అయిన కాళీప్రసాద్ పేరుతో రూపొందించాడు. ఈ ముగ్గురి పేర్లు, వివరాలు వాడే వెబ్‌సైట్ల నిర్వహణకు అవసరమైన డొమైన్లు ఖరీదు చేశాడు. హాస్పిటల్.ఇన్, సప్లయర్స్.ఇన్ తదితర వెబ్‌సైట్లను ఇలానే ఏర్పాటు చేశారు. ఈ రెండూ విజయం సాధించకపోవడంతోనే రవి 'ఐబొమ్మ'ను ఏర్పాటు చేశాడు. ఇతడి బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన లావాదేవీల్లో ఇప్పటికి రూ.13 కోట్లు గుర్తించారు. వీటిలో రూ.3 కోట్లు పోలీసులు ఫ్రీజ్ చేయగా.. మిగతా రూ.10 కోట్లు విదేశాల్లో జల్సాలు, ఆస్తుల ఖరీదుకు రవి ఖర్చు చేశాడు.

### ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

అంతటా మునుపెన్నడూ ఇలాంటి ఎన్నికలు జరుగలేదని, తన రాజకీయ జీవితంలో తానెప్పుడూ చూడలేదని దు య్యబట్టారు. నామినేషన్ల ప్రక్రియ మొదలు, ఓట్ల లెక్కింపు వరకు కాంగ్రె స్ గూండాయిజంతోనే ఎన్నికలు నిర్వహించిందని, పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని ధ్వజమెత్తారు. నామినేషన్ల దశ నుంచే బీఆర్ఎస్ నాయకులను అధికార కాంగ్రెస్ నాయకులు అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. నామినేషన్లు ఉపసంహరించుకోవాలని బెదిరింపులకు దిగారని, లేకుంటే కేసులు పెడుతామని హెచ్చరించారని కోరుకంటి చందర్ తెలిపారు.

**రామగుండంలో రీ పోలింగ్ నిర్వహించాలి**

రామగుండం కార్పొరేషన్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగలేదని, అందుకే అక్కడ రీ పోలింగ్ నిర్వహించాలని కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్ట్రాంగ్ రూముల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేశారని, అక్కడ ఏం జరిగిందో ఎవరికీ అర్థం కాలేని పరిస్థితి నెలకొన్నదని మండిపడ్డారు. రామగుండంలో జరిగిన ఎన్నికల తీరుపై సుమోటోగా ఎన్నికల సంఘం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించారని, పోలీస్‌స్టేషన్లకు కాంగ్రె స్ కార్యాలయం అని పేరు పెట్టుకొంటే సరిపోతుందని దుయ్యబట్టారు. రామగుండంలో జరిగిన ఎన్నికల తీరుపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశామని చెప్పారు.

**మేధావులారా మేల్కొనండి!**

రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు, అనంతర పరిణామాలపై తెలంగాణ మేధావులంతా మేల్కొనాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. అధికార కాంగ్రెస్ నాయకుల దుర్మార్గాలను ఖండించాలని కోరారు. క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్‌కు స్పష్టమైన అధిక్యం వచ్చినా, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడంతోపాటు అక్రమంగా అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. అక్కడ తమ పార్టీ నాయకులపై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని మండిపడ్డారు. ఇలాం టి దాడులు, దౌర్జన్యాలకు మంత్రి వివేక్ వెంకటస్వామి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని చందర్ హెచ్చరించారు. సమావేశంలో రామగుండం బీఆర్ఎస్ నేత బొడ్డు రవీందర్ పాల్గొన్నారు.

### అట్రాసిటీ బాధితులకు ఇళ్ల పంపిణీ

వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పక్కదారి పట్టకుండా బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అవమానం నష్టం జరిగిన బాధితులకు పిసిఆర్ పిఓఏ ఆక్ట్ చట్టం ప్రకారం న్యాయం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బాధితుల పక్షాన నిరంతరం వారికి సహాయ, సహకారాలు అందిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఎస్సీ ఎస్టీలపై ఎలాంటి దాడులు గాని ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడితే, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించి వాస్తవంగా నష్టపోయిన వారికి వీలైనంత త్వరగా న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అడ్లూరి ఆదేశించారు. దళిత, గిరిజన వర్గాలు చదువు వల్ల గొప్పగా రాణించగలుగుతారని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను నిర్మాణం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో బృహతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మంత్రి అన్నారు. మంచి భవిష్యత్తు ఇవ్వటం మూలానే ఈ వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకుంటారని మంత్రి తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి, బ్జడెట్లో నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ పిల్లలు గొప్పగా చదువుకుని రాణించగలరన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తీకరించారు. చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీలకు ఎలాంటి నష్టం ఇబ్బంది కలిగిన తాను ఎల్లప్పుడూ అండగా మంత్రి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా 194 మంది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు 30 లక్షల విలువగల ఇళ్లను మంత్రి చేతుల మీదుగా బాధపెట్లకు అందజేయడం జరిగింది. ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాంస్కృతిక సారధి గుమ్మడి వెన్నెల, కమిషనర్ ఆఫ్ పోలీస్ మల్కాజ్గిరి అవినాష్ మహంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ చౌదరి, ఉప్పల్ జోన్ డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, మల్కాజ్గిరి జోన్ డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీధర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఎస్జీవో బిట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

నిజం.. నిర్భయంగా

తెలంగాణ రౌండప్

గురువారం 19 , ఫిబ్రవరి 2026 పేజీలు 8









## రంజాన్ మాసంలో ముస్లీం లకు ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేస్తా....

### మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్....

### కల్వకుర్తి మున్సిపాలిటీలోని పలు మస్జిద్ ల సందర్శన....

కల్వకుర్తి ఫిబ్రవరి 18 (అక్షర గళం):

పవిత్ర రంజాన్ ఉపవాస మాసంలో ముస్లీంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మస్జిద్ లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని మస్జిద్ ల కమిటీ సభ్యులతో కలిసి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో వివిధ వార్డుల కౌన్సిలర్లు మస్జిద్ లను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ఉపవాస మాస నేటి నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లీంలకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు.రంజాన్ మాసంలో మస్జిద్ ల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తేవాలని వెంటనే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,మబ్బు రామరాజు,రాజేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి, సయ్యద్ మసూద్,ముస్లీం మైనార్టీ నాయకులు సాబేర్,విక్కీ, యాహియఖాన్, ముక్తాధర్,అబ్దుల్ ఖాదర్, ముజీబ్,సాలం, అఖిల్, సోహెల్, అబ్బు, యూసుఫ్,తదితరులు ఉన్నారు.



## పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఫిబ్రవరి 18 (అక్షర గళం):

పదవులు శాశ్వతం కాదని.. ఆమనగల్లు పట్టణ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నూతన మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ కు సూచించారు. బుధవారం హైద్రాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పత్యనాయక్ కు శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నమ్మకంతో గెలిపించిన ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. పేదలకు అండగా ఉండి నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, 10వ వార్డు కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పూసల సత్యం, శ్రీధర్ నాయక్, రాజేందర్, తిరుమల్లేష్ తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

ఆమనగల్లు, ఫిబ్రవరి 18 (అక్షర గళం):

విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలను పోషించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. డీఈఓ గా షోయబ్, ఎంఈవో గా మెహారాజ్, ప్రధానోపాధ్యాయురాలుగా హైందవిక, మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తనూజ, ఉపాధ్యాయులు మల్లేష్, సౌజన్య, యాదగిరి మరియు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నిస్సాన్ ఎంపీవీ గ్రావైట్

**ఉదయ్‌పూర్:** జపాన్ ఆటోమొబైల్ సంస్థ నిస్సాన్ తమ సెవెన్ సీటర్ ఎంపీవీ గ్రావైట్‌ని మార్కెట్లో విడుదల చేసింది. దీని ధర రూ. 5.65 లక్షల నుంచి రూ. 8.49 లక్షల వరకు (ఎక్స్--షోరూం) ఉంటుంది. ప్రస్తుతం మ్యాగ్నెట్ పేరిట భారత్‌లో ఒకే ఉత్పత్తిని విక్రయిస్తున్న నిస్సాన్‌కి ఇది రెండో మోడల్. ఈ ఏడాది టెక్టాన్ ఎస్‌యూవీతో పాటు విశాలమైన సెవెన్ సీటర్ సీ సెగ్మెంట్ ఎస్‌యూవీని కూడా ప్రవేశపెట్టనున్నట్లు నిస్సాన్ మోటార్ ఇండియా ఎండీ సౌరభ్ వత్స తెలిపారు.

# భక్తిభావం.. కఠిన ఉపవాసం

### దర్శనమిచ్చిన నెలవంక

### నేటి నుంచే రంజాన్ మాసం

### గురువారం తొలి ఉపవాసం

### నెలరోజుల పాటు దైవ స్మరణే..



ఆమనగల్లు, ఫిబ్రవరి 18 (అక్షర గళం):

ముస్లింలు అత్యంత పవిత్రంగా కఠోర నియమాలతో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టే రంజాన్ మాసం నేటి నుంచి షురూ కానుంది. బుధవారం సాయంత్రం ఆకాశంలో నెల వంక దర్శనమివ్వడంతో ఈ నెల 19న గురువారం తెల్లవారు జామునుంచి మొదటి (రోజా) ఉపవాస దీక్షకు ముస్లింలు సిద్ధమయ్యారు. బుధవారం రాత్రి నుంచే మసీదులలో ఖురాన్ పఠనం, తరావ్ నమాజ్ ప్రారంభమయ్యాయి. ఇందుకు నియోజకవర్గంలోని మసీదు లను అందంగా ముస్తాబు చేశారు. వేకువ జామున ఉపవాస దీక్ష (సహర్) ప్రారంభించి సాయంత్రం దీక్ష విడిచే సమయం (ఇఫ్తార్) కోసం పట్టణాల్లో ప్రత్యేక వంటకాలు అందించేందుకు హోటళ్లు కూడా సిద్ధమయ్యాయి. ఇలా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి మళ్లీ సాయంత్రం విలీన గగనంలో నెలవంకను చూసిన మరుసటి రోజు రంజాన్ జరుపుకుంటారు.

**అతి పవిత్ర మాసం**

ముస్లింల అతి పవిత్ర గ్రంథమైన దివ్య ఖురాన్ దివి నుంచి భువికి ఈ మాసంలోనే వచ్చిందని వారు విశ్వసిస్తారు. ఈ నెలలో ఉపవాస దీక్ష ద్వారా శరీరాన్ని సుక్షింపజేయడం ద్వారా ఆత్మప్రక్షాళన అవుతుందని వారి నమ్మకం. తద్వారా కామ, క్రోద, మోహ, మద, మత్సాలు అదుపులో ఉంటాయని నమ్మకం. ఉదయాన్నే అన్నపానీయాలు సేవించడాన్ని సహర్ అంటారు. సాయంత్రం ఉపవాస దీక్ష విర మించి భోజనాన్ని తీసుకోవడాన్ని ఇఫ్తార్ అంటారు.

**30 రోజులను మూడు భాగాలుగా...**

రంజాన్ మాసంలో 30 రోజులను మూడు భాగాలుగా విభజిస్తారు. మొదటి పది రోజులు రహమత్, రోజాలు(కరుణ కురిపించే దినాలు), రెండో పది రోజులు మగ్ ఫిరత్ కే రోజాలు (పాపాల నుంచి క్షమాపణ పొందే దినాలు), చివరి పది రోజులు జహన్నుమేసే ఛుట్కారే రోజాలు (నరకదండన నుంచి విముక్తి కోరే దినాలు)గా పాటిస్తారు.

**ప్రత్యేక నమాజ్**

ప్రతిరోజు రాత్రి 8.30 నుంచి 10 గంటల వరకు ఈ మాసంలో ప్రత్యేకంగా తరావీ నమాజ్ చేస్తారు. దివ్యఖురాను రోజుకు 20 రకాతుల చొప్పున తరావీ నమాజ్లో 27 రోజుల పాటు హాఫిజ్ పాటిస్తారు. రంజాన్ లో రాత్రి పూట ఇషా నమాజ్ అనంతరం తరావీనమాజ్ జరుగుతుంది. ఇలా 25 రోజుల తరావీనమాజ్ జరిపిన తర్వాత 26వ రోజు సబ్ ఏ ఖదర్ రాత్రి నుంచి ఈదు ఉల్ఫితర్ వరకు ఉపవాస దీక్షను ఆచరిస్తారు. ఇహలోకంలో ఆచరించే కఠోర దీక్షలు మనల్ని పరలోకంలో కాపాడుతాయని ముస్లింల ప్రగాఢ విశ్వాసం. రంజాన్ మాసంలో ఉపవాసాలు, ధాన ధర్మాలతో గడిపిన వారి ప్రార్థనలను అల్లాహ్ ఆలకిస్తాడని, వారి పాపాలు పరిహారమై అగ్నిసంస్కారం పొందిన బంగారం మాదిరి వారి మోము దివ్యకాంతిలో వెలుగుతుందని వారు విశ్వసిస్తారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆమనగల్లు విద్యార్థిని.. అభినందించిన ఎంఈవో



ఆమనగల్లు, ఫిబ్రవరి 18 (అక్షర గళం):

సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని వివేక విద్యా భారతి పాఠశాల విద్యార్థిని ప్రతిభ చాటింది. మండల జట్టు తరపున ఆడిన రీనాలిసా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన రీనాలిసా ను ఎంఈవో పాండు, బస్టాండ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయుడు చందర్ లు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో పాండు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో నిర్వహించే వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాల , గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు గచ్చిబౌలిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో ఆమె పాల్గొననుందని తెలిపారు. కార్యక్రమంలో వివేక విద్యా భారతి పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమూద్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష ఎస్సై కురుమూర్తి

వెల్దండ ఫిబ్రవరి 18 (అక్షర గళం):

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే బుధవారం వెల్దండ మండల పోలీసులు ఎన్ ఫోర్స్ మెంట్ వీధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ఎదుట శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేయుచుండగా పెద్ద కొత్త పల్లి మండలం యాపట్ల గ్రామానికి చెందిన చెందిన మహమ్మద్ ఖాసిం అనే వాహన దారుడు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టు పడ్డట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు మహమ్మద్ ఖాసిం కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించి నట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసి కల్వకుర్తి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై కురుమూర్తి పేర్కొన్నారు కల్వకుర్తి జూనియర్ సివిల్ న్యాయమూర్తి జాడ కావ్య నిందితునికి మూడు రోజులు సాధారణ జైలు శిక్ష 600 రూపాయలు జరిమానా విధించారని ఎస్సై కురుమూర్తి తెలిపారు

# పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజాసేవలో కొనసాగుతా

### మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

అక్షర గళం, మియాపూర్ :



పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజాసేవలో కొనసాగు తానని మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ వాసులు, అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీల వాసులు, శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని, శాలువాతో సత్కరించి ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీల వాసులు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజల సమస్యల పరిష్కారంలో శ్రీకాంత్ చూపిన చొరవ, అంకితభావాన్ని కాలనీ వాసులు కొనియాడారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని వారు తెలిపారు. అనంతరం ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి సహకరించిన మియాపూర్ డివిజన్ ప్రజలకు, నాయకులకు, కార్య కర్తలకు, కాలనీల వాసులకు, కాలనీల అసోసియేషన్ సభ్యు లకు కృతజ్ఞతలు తెలిపారు, పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధి కి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్, వినయ్ ముదిరాజ్, అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీవాసులు, న్యూ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

అక్షరగళం
https://aksharagalam.com
గురువారం 19 | ఫిబ్రవరి 2026
www.aksharagalam.com

# అక్రమ కేసులు ఎత్తివేయాలని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఆర్యవైశ్య మహాసభ నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిరసన స్వచ్ఛందంగా మూసి ఉంచిన దుకాణాలు






**కల్వకుర్తి ఫిబ్రవరి 18 (అక్షర గళం ):**

ఆర్యవైశ్యులైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ పాపిశెట్టి రాము పై పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తిలో ఆర్యవైశ్య దుకాణాల బందుకు పిలుపునిచ్చారు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి ఉంచి సంపూర్ణ మద్దతు తెలిపారు. కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీని నిర్వహించి నిరసన తెలుపుతూ ఆర్యవైశు ్యలైన ఉప్పల వెంకటేష్ పాపిశెట్టి రాముపై అట్రాసిటీ కేసులను ఎత్తి వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ నాయకులు గంధం కిరణ్ ప్రసాద్ శివాలయం శ్రీనివాస్ గంప శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు దక్కవలసిన మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కకుండా కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఆర్యవైశ్యులకు తీవ్ర అన్యాయాన్ని చేశాయని పత్యా నాయక్ పై జరిగిన దాడిలో ఎలాంటి సంబంధం లేని ఉప్పల వెంకటేష్ పాపిశెట్టి రాముపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయించారని ఈ కుట్రను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆర్యవైశు ్యలను రాజకీయపరంగా అణిచి వేయడానికి చూస్తున్న పార్టీలను వచ్చే ఎన్నికల్లో సమాధి చేస్తామని ఆర్యవైశు ్యలంతా కలసికట్టుగా ముందుకు వెళ్తామని అన్నారు అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దొంతు శ్రీను దాచేపల్లి మనోహర్ హరీష్ పూరి రమేష్ మార్చి పెద్ది రవి తిరుపతయ్య సామల నరసింహ రవి ప్రభాకర్ ఇరువంటి రమేష్ కల్వ ఆంజనేయులు కాల్వ సాయిబాబు సంతోష్ నామ ఆనంద్ గార్లపాటి రామకృష్ణ పాపిశెట్టి శ్రీధర్ శ్రీను చిగుళ్లపల్లి మధు నామ ఆనంద్ తదితరులు ఉన్నారు.



# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

## కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 18 (అక్షర గళం):**

ఆమనగల్లు మున్సిపాలిటీలోని 4వ వార్డు జంగారెడ్డి పల్లి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషిచేస్తానని వార్డు కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్ చెప్పారు. బుధవారం గ్రామంలో టీయుఎఫ్ఐడీసీ నిధులు రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వార్డులోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, తాను ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో పబ్బు పరమేష్ గౌడ్, జంతుక అల్లాజీ, గిరి, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నారాయణరెడ్డి రంజాన్ మాస శుభాకాంక్షలు

**ఆమనగల్లు, ఫిబ్రవరి 18 (అక్షర గళం):**



రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పాటిస్తారని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఎఎ కింగ్స్ పాన్ మహల్ షాప్ ప్రారంభం

**అక్షర గళం, శేరిలింగంపల్లి :**

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో ఎఎ కింగ్స్ పాన్ మహల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్, చారి, సలీమ, కైసర్, ఖలీమ్, నయీమ్, సుల్తాన్, నవాజ్ ఖాన్, ఖాజిమ్, మొహమ్మద్ అలీ, ఇక్బాల్, తాహిర్ తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ - అడ్వాన్స్ లో ఏకలవ్య కల్వకుర్తి గురుకుల విద్యార్థుల హవా

**వెల్దండ ఫిబ్రవరి 18 (అక్షర గళం):**

జేఈఈ మెయిన్ -2026 మొదటి విడత పరీక్షా ఫలితాల్లో తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కల్వకుర్తి కి చెందిన విద్యార్థులు గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలను సాధించారు. గత సంవత్సరం ఇద్దరు ఎన్ఐటి లో సీటు సాధించారని, ఈ ఏడాది జేఈఈ (అడ్వాన్స్ డ్ ) పరీక్షలో 10 మంది విద్యార్థులు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ సుమన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అత్యధిక పర్సంటైల్ సాధించి , తమ కుటుంబ పేదరికం విజయానికి అడ్డంకి కాదని నిరూపించారు. ఇందులో కొర్ర సాయి చరణ్ 84.62 పర్సంటైల్, ఇస్లావత్ రాజశేఖర్ 78.66, కేతావత్ మోహన్ 78.29, ముడావత్ గణేష్ 75.26 మరియు మొత్తం పదిమంది జేఈఈ (అడ్వాన్స్ డ్ ) మెయిన్స్ లో అర్హత సాధించినందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు



## ఆర్థిక సహాయం అందజేత

**వెల్దండ ఫిబ్రవరి 18 (అక్షర గళం):**

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన ఊర వెంకటయ్య మంగళవారం రాత్రి రాఘయిపల్లి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు మృతిచెందిన విషయం తెలుసుకున్న వెల్దండ మండల మాదిగ ఐక్యవేదిక నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు మాదిగ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ మాదిగ ఐక్యవేదిక తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని మరో ధైర్యాన్ని కల్పించారు మాదిగ ఐక్యవేదిక తరపున తక్షణ ఆర్థిక సహాయం 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక అధ్యక్షులు సామేలు తలారి జంగయ్య గోపాలమిత్ర బాలు ఉపాధ్యక్షులు మంగళగిరి శ్రీను ప్రధాన కార్యదర్శి ముశీ గల్ శెట్టి మల్లేష్ కార్యదర్శి దాసరి శివప్రసాద్ ప్రచార కార్యదర్శి ఈదులపల్లి శ్రీనివాసులు మీడియా కన్వీనర్ దండు జగన్ మాదిగ ఐక్యవేదిక వ్యవస్థాపకులు కొయ్యల పుల్లయ్య మాదిగ ఐక్యవేదిక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అన్నంలో పురుగులు రోడ్డెక్కిన గురుకుల పాఠశాల విద్యార్థులు







**వెల్దండ ఫిబ్రవరి 18 (అక్షర గళం):**

వెల్దండ మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో ఉడికి ఉడకని అన్నం పురుగుల అన్నం మాకొద్దని వెల్దండ గురుకుల పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి పై విద్యార్థులు బైఠాయించి ఆందోళన చేపట్టారు సందర్భంగా పలువురు విద్యార్థునులు మాట్లాడుతూ కొద్ది రోజుల నుండి అన్నంలో పురు గులు వస్తున్నాయని ప్రశ్నిస్తే పురుగులు తీసేసి తినండి అంటూ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారు సమస్యలను ఎవరికి చెప్పిన విద్యార్థులను టార్గెట్ చేసి వేధిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు రాత్రి వేళలో పురుగుల అన్నం తినలేక కడుపు మాడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు అన్నారు ఏంటని ఉన్నంత అధికారులు స్పందించి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు విద్యార్థులు ఆందోళన విషయం తెలుసుకున్న తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఎస్సై కురుమూర్తి సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అక్కడి చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పడం తో విద్యార్థులు ఆందోళన విరమించారు

# గ్రామసభలో వార్డు మెంబర్స్ కు శాఖల కేటాయింపు

## సర్పంచ్ లతా శేఖర్ రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 18 (అక్షర గళం ):**



కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామపంచాయతీ గ్రామసభ బుధవారం సర్పంచ్ లతా శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తురకలపల్లి గ్రామపంచాయతీకి చెందిన వార్డు సభ్యులకు ఒక్కొక్కరికి ఒక శాఖ గ్రామ అభివృద్ధి కోసం కేటాయించినట్లు సర్పంచ్ లతా శేఖర్ రెడ్డి తెలిపారు. గ్రామ సర్పంచ్ లతా శేఖర్ రెడ్డి రెవెన్యూ త్రాగునీటి సరఫరా శాఖ చేపట్టగా ఉపసర్పంచ్ రాంచంద్రమ్మ ఇళ్ల నిర్మాణాలు రెండవ వార్డ్ మెంబర్ ముగులాల్ పారిశుద్ధ శాఖ మూడవ వార్డు మెంబర్ పరహాన బేగం వైద్యశాఖ నాలుగవ వార్డు మెంబర్ రామచందర్ వ్యవసాయ శాఖ ఐదవ వార్డ్ మెంబర్ దీప విద్యుత్ శాఖ ఆరవ వార్డు మెంబర్ శివప్రసాద్ విద్యాశాఖ ఏడవ వార్డు వెంకటయ్య ఉపాధి హామీ శాఖ ఎనిమిదవ వార్డ్ మెంబర్ నీలమ్మ శిశు సంక్షేమ శాఖాలు గా శాఖాలను కేటాయించినట్లు సర్పంచ్ లతా శేఖర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో శాఖాలు కేటాయించినందుకు గ్రామ సర్పంచ్కి కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామాభివృద్ధికి తోడ్పాటుకు సహకరిస్తామని కేటాయించిన శాఖలకి బాధ్యతతో నిర్వహిస్తామని వార్డు సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత మహిళలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 18 (అక్షర గళం ):**



తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల బాలయ్య మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి బాధ్యత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు తక్షణ ఆర్థిక సహాయం కింద దాన సంస్కారాల కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ నాయకుల ద్వారా బాధితుని కుటుంబానికి అందజేశారు. పరామర్శించిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి వార్డు సభ్యులు టేకూరి శివలింగం లైన్స్ క్లబ్ నెంబర్ పోతిరెడ్డి అంజిరెడ్డి జిమ్ కుంట్ల తిరుపతి గౌడ్ బొచ్చుపల్లి వెంకటయ్య బొచ్చుపల్లి రాములు మల్లె మొగ్గల యాదయ్య రాజమౌని కృష్ణయ్య రాజమౌని చెన్నయ్య వెల్దండ ప్రమోద్ కుమార్ మల్లె మొగ్గల రాజేష్ రబ్బాని పరామర్శించిన వారిలో ఉన్నారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యం

## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**అక్షరగళం, కుత్బుల్లాపూర్ :**

ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.



# వైస్ చైర్ పర్సన్ గీత ఆచారి సహకారంతో.. ఆర్థిక సాయం

**ఆమనగల్లు, ఫిబ్రవరి 18 (అక్షర గళం):**

ఆమనగల్లు మున్సిపాలిటీ 3వ వార్డు ఎర్రబిక్య తండాకు చెందిన నేనావత్ ఈశ్వర్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ నాయకులు మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. ఆమనగల్లు మున్సిపల్ వైస్ పర్సన్ తల్లోజు గీత ఆచారి సహకారంతో 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, నంగ్రియా, హన్మంతు, మోత్య, పాండు, బాలు, శ్రీను, గోపి, సక్రూ, రమేష్, శివరాం, లాలు, హారి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ లో అభ్యున్నతికి కృషి చేస్తుండగా మేం అండగా నిలుస్తున్నాం

**అక్షర గళం, హైదరాబాద్ :**

రాష్ట్రం లో సీఎం రేవంత్ రెడ్డి మైనారిటీ లో అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా మైనారిటీలకు ఆర్థిక సహాయం అందజేత కార్యక్రమానికి ఆయనతో పాటు శాసన మండలి లో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీ, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్ , గురుకుల పాఠశాల చైర్మన్ ఫయిమ్,ఎంఎల్సీలు ఇంఫెండీ, మీర్జా రహమత్ బేగ్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ సెక్రటరీ షఫీఉల్లా , ఎంజీఎం పర్సిన్ మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ లో అభ్యున్నతికి కృషి చేస్తుండగా మేం అండగా నిలుస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద మహిళలకు రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ కాగా నేడు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన కింద 232 మంది టార్గెట్గా నిర్ణయించుకున్నాం ప్రస్తుతం ఎంపిక చేసిన 225 మందిలో 5 మందికి కోటి కోటీ 12 లక్షల 50 వేల చెక్కును పంపిణీ చేస్తున్నామన్నారు. రేవంత్ అన్న భరోసా పథకం కింద మైనారిటీలకు బైకుల పంపిణీ చేస్తున్నామన్నారు. మేడ్చల్ జిల్లాలో 25 మందికి వాహనాల పంపిణీ చేస్తున్నామని, ప్రతి వాహనం రూ. లక్ష విలువ గలిదై ఉండగా 25 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా ప్రస్తుతం 13 మందికి వాహనాలు అందిస్తున్నామని మహేందర్ రెడ్డి తెలిపారు.

# పదునెక్కిన బంధం

అంతర్జాతీయంగా అవాంతరాలు ఎదురైన ప్రతి సందర్భంలోనూ మనకు అండగా నిలబడిన ఫ్రాన్స్‌తో మన అనుబంధం మరింత బలపడింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ భారత పర్యటన సందర్భంగా రక్షణ, ఆరోగ్యం, అత్యంతా ధునాతన సాంకేతికత, సంప్రదాయేతర ఇంధన వనరులు, అరుదైన ఖనిజాలు సహా పలు అంశాల్లో ఇరు దేశాలకూ లబ్ధి చేకూర్చే 21 ఒప్పందాలపై మంగళవారం సంతకాలు కావటంతోపాటు ఇప్పుడున్న ద్వైపాక్షిక బంధాన్ని ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యానికి విస్తరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, మెక్రాన్‌లు నిర్ణయించటం చరిత్రాత్మకం. పరస్పర గౌరవం, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ఉంటే దేశాల మధ్య స్నేహం చిగురించటం, విస్తరించటం కష్టమేమీ కాదు. కానీ చుట్టూ గడ్డు పరిస్థితులున్నా, అనిశ్చితి ఆవరించినా కూడా ఆ బంధం మరింత దృఢపడటం గొప్ప విషయం. మోదీ అన్నట్టు ఇరు దేశాల మధ్యా దశాబ్దాలుగా ఉన్న 'సరిహద్దులు లేని' చెలిమి వల్లనే ఇదంతా సాధ్యమైంది. 1988లో పోఖ్రాన్‌లో అప్పటి వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అణుపరీక్ష నిర్వహించినప్పుడు ఏం జరిగిందో అందరికీ గుర్తుంది. అప్పటికే తమ అమ్ములపొదిలో వందల సంఖ్యలో అణుబాంబులు పెట్టుకున్న అమెరికా, బ్రిటన్, చైనా తదితర దేశాలన్నీ మనపై విరుచుకుపడ్డాయి. సుద్దులు చెప్పేందుకు సిద్ధమయ్యాయి. యూరోపియన్ యూనియన్ (ఈయూ) శిఖరాగ్ర సదస్సు ఆంక్షలు విధించేందుకు సిద్ధమైంది. అప్పుడు భారత్‌ను గట్టిగా సమర్థించి, ఆంక్షలు విధించే తీర్మానాన్ని 'వీటో' చేస్తామని ఫ్రాన్స్ హెచ్చరించటంతో అది కాస్తా సద్దుమణిగింది. ఆ తర్వాత కూడా అణు రియాక్టర్ల సాంకేతికత మొదలు అధునాతన ఆయుధాలు అందించటం వరకూ ఆ దేశం మనకెంతో తోడ్పాటునందించింది. ప్రపంచ దేశాలను బతిమాలి, ఒత్తిడి తెచ్చి మూడు దశాబ్దాల క్రితం తానే తీసు కొచ్చిన ప్రపంచీకరణ విధానాలకు హఠాత్తుగా తిలోదకాలిచ్చిన అమెరికా... ఇప్పుడు ఒంటెత్తు పోకడలతో, బెదిరింపులతో, దబాయింపులతో అందరినీ పాదాక్రాంతం చేసుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ దౌత్య సంప్రదాయాలకూ, మర్యాదలకూ ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెల్లుచీటీ ఇచ్చారు. ఈ కల్లోల స్థితిలో భారత్--ఫ్రాన్స్‌ల మధ్య ఇప్పుడు కుదిరిన ఒప్పందాలు ఏదోమేర సుస్థిరత ఏర్పడటానికి దోహద పడతాయి. వర్తమాన ప్రపంచ పరిణామాలపై ఇరు దేశాల వైఖరులూ ఒకటే. అన్ని దేశాలూ నిబంధనలకు కట్టుబడి ఉన్నప్పుడే అందరూ సమానంగా అభివృద్ధి సాధించగల మెరుగైన ప్రపంచం ఏర్పడుతుందని రెండు దేశాలూ విశ్వసిస్తాయి. ఇలాంటి సారూప్యతల కారణంగానే ప్రగాఢమైన సాన్నిహిత్యం సాధ్యమైంది. మన రక్షణ కొనుగోళ్లలో రష్యా తర్వాత ఫ్రాన్స్‌దే రెండో స్థానం. ఆ రంగంలో మనం స్వావలంబన సాధించాలనీ, విదేశాలపై ఆధారపడటం తగ్గాలనీ అందరూ కోరుకుంటున్నదే. కానీ ఈలోగా మన భద్రతకూ, రక్షణకూ విశ్వసించదగ్గ భాగస్వాములు ఎంతో అవసరం. రష్యాతోపాటు ఫ్రాన్స్ దాన్ని నెరవేర్చగలుగుతోంది. మన వైమానిక దళానికీ, నావికాదళానికీ మరిన్ని రఫేల్ యుద్ధ విమానాల కోసం మనం ఒప్పందం కుదుర్చుకోగా, వాటిలో కొన్నిటిని ఇక్కడే ఉత్పత్తి చేసేందుకు ఫ్రాన్స్ అంగీకరించింది. అలాగే ఎవరెస్టు శిఖరం కన్నా ఎత్తులో ఎగిరే ఎయిర్‌బస్ హెచ్ 125 హెలికాప్టర్ల తయారీ సైతం మొదలైంది. వాటిని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తామని మోదీ ప్రకటించారు. ప్రపంచం తూర్పు, పడమరలుగా... ఉత్తర, దక్షిణాలుగా విడివడి ఉంది. మనం పాశ్చాత్య దేశాలుగా పిలుచుకునే వాటిలో సైతం భిన్న ధోరణులు కనబడుతున్నాయి. ఇలాంటి ప్రపంచంలో పరస్పర సహకారం, గౌరవం, ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటే ఏ రెండు పక్షాల మధ్యనైనా అవగాహన కష్టం కాదని ఇప్పుడు ఫ్రాన్స్‌తో కుదిరిన ఒప్పందాలైనా, ఇంత క్రితం బ్రిటన్, ఈయూలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలైనా రుజువు చేశాయి. ఎప్పటికీ ఏకధ్రువ ప్రపంచమే కొనసాగాలనీ, తమ ఆధిపత్యమే శాశ్వతంగా వర్ధిల్లాలనీ, అన్యులెవరూ ఎదగరాదనీ భావిస్తున్న అమెరికా... బహుళ ధ్రువ ప్రపంచం తన కళ్లముందే నిర్మాణమవుతున్న వైనాన్ని ఇకనైనా గ్రహించటం మంచిది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఇద్దరికీ జైలు శిక్ష

### కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 18 (అక్షర గళం ):**



మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరినీ బుధవారం కోర్టులో హాజరు పరచగా ముగ్గురిలో ఇద్దరికీ జైలు శిక్ష తో పాటు వెయ్యి రూపాయల జరిమానా తో పాటు సోషల్ సర్వీస్ విధించినట్లు జూనియర్ సివిల్ జడ్జ్ కావ్యా జాడ విధించినట్లు కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి మీడియాకు తెలిపారు. తెలకపల్లి మండలం ఆలేరు గ్రామానికి చెందిన బీర గళ్ళ బాలయ్య మూడు రోజులు జైలు శిక్ష 600 జరిమానా విధించినట్లు కల్వకుర్తి మండలం సుధాకర్ గ్రామానికి చెందిన అంతారం కుర్మయ్య ఒకరోజు జైలు శిక్షతోపాటు 600 జరిమానా విధించినట్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు. సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లక్ష్మిగూడలో చదరపు గజం రూ.51 వేలు

**హైదరాబాద్:** రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మిగూడలోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన లభించింది. ఇక్కడి 14 ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు ఈ నెల 2 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా బుధవారం నాడు నిర్వహించిన వేలం పాటలో 49 మంది కొనుగోలుదారులు పాల్గొనగా ప్లాట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. ఈ భూముల చదరపు గజానికి రూ. 32 వేల ను కనీస ధరగా నిర్ధారించగా, వేలం పాటలో గరిష్టంగా చదరపు గజం రూ.51 వేలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 14 ప్లాట్ల విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల మేర ఆదాయం వచ్చిందని ఆయన వివరించారు. హౌసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించిన ఈ భూముల విక్రయాల్లో అతి తక్కువగా చదరపు గజానికి రూ.36 వేల ధర పలకగా, సగటున చదరపు గజం భూమి రూ. 44,285 ధర పలికింది.

## విభజనతో 80వేల కోట్లు రావాల్సి ఉంది

**రాజమండ్రి:** రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రావాల్సిన రూ.80 వేల కోట్ల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,

## బహుళ ప్రయోజనాల సూక్ష్మ సేద్యం..

### రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలు

### అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ:** సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, అధిక దిగుబడులు సాధించడం వంటి బహుళ ప్రయోజనాలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. లెక్టర్ లక్ష్మీశ బుధవారం తిరువూరు ఆర్డీవో కె.మాధురి, అధికారులతో కలిసి ఎ.కొండూరు మండలం, రేపూడి గ్రామ పంట పొలాలను సందర్శించారు. సూక్ష్మ సేద్యం పథకం ద్వారా ప్రయోజనం పొందుతూ రైతు జి.విష్ణువర్ధన్‌రెడ్డి సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను, పరికరాలను పరిశీలించారు. పథకం ప్రయోజనాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో సాగునీటి యాజమాన్యం చాలా ప్రధానమైనదని.. సాగునీటి వనరుల సద్వినియోగంలో బిందు సేద్యం, తుంపర సేద్యం చాలా కీలకమైనవన్నారు. 2025-26లో 2,200 హెక్టార్లకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నామన్నారు. ఈ లక్ష్యానికి మించి కూడా 3,500 హెక్టార్ల వరకు రైతులకు ప్రయోజనం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏడు కంపెనీల ద్వారా పరికరాలు అమర్చుతున్న వివరించారు. సాగునీరు, కరెంటు వినియోగంలో 50 శాతం పొదుపుతో పాటు ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణానికి నీరు అందించడం సూక్ష్మ సేద్యంతో సాధ్యమవుతుందని.. భూసారానికి, భూ సమతుల్యతకు ఎలాంటి హానీ కలగకుండా సాగువ్యయంలో దాదాపు 40 శాతాన్ని ఈ విధానంతో ఆదా చేసుకోవచ్చన్నారు. మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, కొబ్బరి వంటి పంటలతో పాటు కూరగాయలు, పూల తోటలకు కూడా సూక్ష్మ సేద్యం బాగుంటుందన్నారు. సూక్ష్మ సేద్యం వల్ల ఎకరా మొక్కజొన్నకు దాదాపు ఏడు క్వింటాళ్ల మేర అదనపు దిగుబడి వస్తుందన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటగా మొక్కజొన్న సాగుకు ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు, ఏపీ ఎంఐపీ కార్యాలయం ద్వారా వివరాలు పొంది, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల స్థూల జోడింపు విలువ (జీవీఏ)లో వృద్ధికి సూక్ష్మ సేద్యం విధానాలు కూడా ఉపయోగపడతాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ వెంట ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని, ఉద్యానశాఖ అధికారి నరేంద్ర కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ రంగారావు, సూక్ష్మ సేద్య పథకం జిల్లా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

### ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి

### 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలోనూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితం లోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలు పోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

## మక్తల్‌లో 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

### తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా కబడ్డీ పోటీలు నిర్వహణ

### క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా ఏర్పాట్లు

**హైదరాబాద్:** మక్తల్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహించాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించే కబడ్డీ పోటీల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం కప్-2026లో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. కబడ్డీ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దిశానిర్ధేశర చేశారు. ఈనెల 20 నుంచి 24 వరకు కబడ్డీ పోటీలు జరుగనుండటంతో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు సీరియస్‌గా తీసుకోని పనిచేయాలని ఆదేశించారు. మక్తల్ లో నిర్వహించే కబడ్డీ పోటీలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచేలా నిర్వహణ ఉండాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం అతిథ్యం, స్టేడియం, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు 33 జిల్లాలనుంచి క్రీడాకారులు రానుండటంతో అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే వారికి వసతులు తదితర అంశాల్లో ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా చూసుకోవాలని తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులను కబడ్డీ పోటీల్లో భాగస్వాములను చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఈ కబడ్డీ పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అతిథులుగా హాజరవుతున్నారని, వారందరిని గౌరవించుకోవాలని సూచించారు. పోలీస్, స్పోర్ట్స్, శానిటరీ, మున్సిపల్, విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడూ జిల్లా ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ కబడ్డీ పోటీలను విజయవంతానికి కృషిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా కబడ్డీ పోటీలను సవాల్‌గా తీసుకోని అధికారులతో కలిసి ముందుకుపోవాలని మంత్రి చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా క్రీడల అధికారి, విద్యుత్, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎంపీడీవో అధికారులు, మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతులు పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్యేతో టిడిపి ఎమ్మెల్యేల సరదా

**అమరావతి:** అసెంబ్లీ ఆవరణలో తెదేపా ఎమ్మెల్యేలకు వైకాపా ఎమ్మెల్యే చంద్రశేఖర్ తారసపడ్డారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు, అశోక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలను వైకాపా ఎమ్మెల్యే పలకరించారు. ఈ సందర్భంగా వీరి మధ్య సరదా చిట్‌చాట్ జరిగింది. బిల్ గేట్స్ స్థాయి తెలియకుండా విమర్శించే స్థాయికి మీ పార్టీ దిగజారిపోయిందని తెదేపా ఎమ్మెల్యేలు ఆయనను అడిగారు. అసెంబ్లీకి వచ్చి బ్జడెట్ లెక్కలు అడగకుండా.. ప్రెస్‌మీట్ పెట్టి బిల్‌గేట్స్ టీ, కాఫీ ఖర్చులంటూ నవ్వులపాలయ్యారుగా.. అని ఎంఎస్ రాజు ఎద్దేవా చేశారు. అన్నీ తెలిసే నన్ను ఆడుకుంటున్నారుగా... మీకో నమస్కారం అంటూ చంద్రశేఖర్ అక్కడి నుంచి నవ్వుకుంటూ వెళ్లిపోయారు.

## మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో సినీనటుడు, మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబీయూ) ఛాన్సలర్ మోహన్‌బాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని ఆయన చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. అనుబంధ పిటిషన్‌ను కొట్టేసింది. కిడ్నాప్‌నకు ముందు, తర్వాత వర్సిటీ పీఆర్వో సతీష్‌తో మోహన్‌బాబు మాట్లాడారని, మెసేజ్‌లు పంచుకున్నారని పోలీసులు చెబుతున్న విషయాన్ని గుర్తుచేసింది. ప్రధాన వ్యాజ్యంపై లోతైన విచారణ జరుపుతామంటూ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మార్చి 3కు వాయిదా వేశారు. ఇద్దరు విద్యార్థుల కిడ్నాప్ వ్యవహారంలో మోహన్ బాబు ప్రత్యక్ష ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే బౌన్సర్లను అరెస్ట్ చేశారు.

## వేగంగా అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

**మెదక్:** మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ బట్టల షాపు యజమాని వనపర్తి రోహిత్ గుప్తా (50) గా గుర్తించారు. క్షతగాత్రుడిని ఎల్లారెడ్డికి చెందిన విజయ్‌గా గుర్తించారు. వీరు విజయవాడకు వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. యాక్సిడెంట్ గురించి సమాచారం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## చిన్నారి హత్యకేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య

**అన్నమయ్య:** మదనపల్లిలో ఏడేళ్ల చిన్నారి దారుణ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కులవర్ధన్ మృతదేహం కురబలకోట మండలం కనసానిపల్లె చెరువులో లభ్యమైంది. అతను ఆత్మహత్య చేసుకున్నట్లుగా గుర్తించారు. చిన్నారి హత్య కేసుపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియాతో మాట్లాడుతూ.. కురబలకోట మండలం కనసానిపల్లె చెరువులో బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని కులవర్ధన్‌గా అతని బంధువులు గుర్తించారని ఎస్పీ చెప్పారు. మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు. కులవర్ధన్ బంధువులు వచ్చిన తర్వాత పోస్టుమార్టం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. మంగళవారం కులవర్ధన్‌ను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా.. పోలీసుల నుంచి తప్పించుకుని అతడు పారిపోయాడని తెలిపారు. అతని ఆచూకీ కోసం మూడు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. బుధవారం ఉదయం చెరువులో కులవర్ధన్ మృతదేహం తేలినట్లు తెలిసిందన్నారు. ప్రాథమిక విచారణలో అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడించారు.

## హత్యకు గురైన బాలిక అంత్యక్రియలు పూర్తి

**కడప:** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో దారుణ హత్యకు గురైన బాలిక అంత్యక్రియలు కన్నీటి వీడ్కోలు మధ్య ముగిశాయి. మదనపల్లిలో ఏడేళ్ల బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ హత్యకు గురైన బాలిక అంత్యక్రియలు ఆమె స్వగ్రామమైన కడప జిల్లా వీరబల్లి మండలం రాగిమానుదిన్నెపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియలకు బంధువులు, స్థానికులు, అన్నమయ్య, కడప జిల్లాల టీడీపీ నేతలు హాజరయ్యారు. అందరూ కన్నీటితో బాలికకు చివరి వీడ్కోలు పలికారు. అంత్యక్రియలకు ముందే, ఈ కేసులో నిందితుడు కులవర్ధన్ మృతిచెందాడు. అన్నమయ్య జిల్లా కరసానివారిపల్లి చెరువులో అతడి మృతదేహం లభించింది. స్థానికుల సమాచారంతో ముదివేడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తున్నారు. బాలిక అంత్యక్రియలకు ముందే నిందితుడు కులవర్ధన్ మరణంపై మృతురాలి బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## పరిటాలలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్

**విజయవాడ:** కంచికచర్ల మండలం, పరిటాలలో ఏర్పాటుచేస్తున్న రిలయన్స్ న్యూ ఎనర్జీ - కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంటును ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం సందర్శించారు. 30 ఎకరాల విస్తీర్ణంలోని ఈ ప్లాంటును త్వరలో ముఖ్యమంత్రి ప్రారంభించే అవకాశమున్నందున ప్లాంటులో జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజుకు 22 టన్నుల సీబీజీ ఉత్పత్తి లక్ష్యంగా ఎలాంటును సిద్ధం చేస్తున్నట్లు ఎలాంటు సిబ్బంది వివరించారు. స్థానిక వ్యవసాయ వ్యర్థాలు, మునిసిపల్ ఘన వ్యర్థాలు వంటి వాటిని ఉపయోగించి పర్యావరణ హిత ఇంధనాన్ని ఉత్పత్తి చేసేందుకు ఇలాంటి ఎలాంటులు దోహదం చేస్తాయన్నారు. ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కూడా చేయూతనిస్తాయన్నారు. కర్బన ఉద్గారాలకు కళ్లెం వేయడంతో పాటు రాష్టాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీబీజీ ఎలాంట్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు

**హైదరాబాద్:** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. సమాచారశాఖ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆ÷-లనైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ పక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్

### రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం 15వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. ప్రధానంగా వివిధ రంగాలకు చెందిన కంపెనీల పెట్టుబడులపై మాట్లాడారు. మొత్తం రూ.37, 899 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 56,692 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన వివిధ పెట్టుబడి ప్రతిపాదనలకు ఎస్ఐపీబీలో ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాశ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

**న్యూఢిల్లీ:** సాంకేతిక ప్రపంచంలో భారత్ తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగంగా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. సుందర్ పిచాయ్ ఈ శిఖరాగ్ర సమావేశంలో 20న కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం భారత దేశానికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే చాలా మంది మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నారు' అంటూ రాసుకొచ్చారు. ఈ సదస్సులో 110కి పైగా దేశాలు, 30 అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి.

### తిరుపతిలో యువకుడి హల్‌చల్

**తిరుపతి:**రేణిగుంటలో ఓ యువకుడు హల్ చల్ చేశాడు. అంబేద్కర్ సర్కిల్ వద్ద గుర్తుతెలియని యువకుడు నడిరోడ్డుపై కత్తితో గొంతు కోసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. యువకుడు చేతిలో కత్తిపట్టుకుని ఉండటంతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఘటనను చూసి చాలామంది స్థానికులు భయంతో పరుగులు తీశారు. కత్తితో గొంతు కోసుకోవడంతో తీవ్ర రక్తస్రావమై రోడ్డుపైనే పడిపోయాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. రోడ్డుపై పడి ఉన్న యువకుడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు పోలీసులు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో రేణిగుంట అంబేద్కర్ సర్కిల్ వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. యువకుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

**హైదరాబాద్:** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

### యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

**న్యూఢిల్లీ:** ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్యయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

### కొలంబోకు సొంత దుడ్లతోనే వెళ్లా

**అమరావతి:** ఇటీవల కొలంబోలో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. తనకు అంతటి దుస్థితి పట్టలేదన్నారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగతమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్? అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు. శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారని చెప్పారు. ఒకరు కల్తీ లడ్డూపై.. మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చ కోరుతున్నారన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారోనని తమకు ఆసక్తిగా ఉందని చెప్పారు.

### తాగుబోతు భర్తను హత్య చేసిన భార్య

**హైదరాబాద్:** హైదరాబాద్ పాతబస్తీలో దారుణం జరిగింది. కట్టుకున్న భర్తను భార్య దారుణంగా హత్య చేసింది . పాతబస్తీ భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు మహమ్మద్ ఇషాక్‌గా పోలీసులు గుర్తించారు. అతడు ఆటోనడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇషాక్ మద్యానికి బానిసవడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేవని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే గత రాత్రి కూడా ఇరువురి మధ్య వాగ్వివాదం చెలరేగినట్లు తెలుస్తోంది. దీతో, మద్యం సేవించి రోజూ గొడవపడుతున్న భర్తను నిద్రలో ఉండగానే చున్నీతో గొంతు బిగించి హత్య చేసింది భార్య నూర్జహాన్ బేగం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలుగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచూగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్దతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

# ఇద్దరు మావోల లొంగుబాటు

### పునరావాసం కల్పిస్తామన్న అల్లూరి జిల్లా ఎస్పీ

**పాడేరు:**ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ బర్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు. కడితే హిడిం అలియాస్ అంజు అలియాస్ కరుణ- డివిజినల్ ఏరియా కమిటీ మెంటర్ , బద్సే భీమా అలియాస్ మనీష్ ఏరియా కమిటీ మెంటర్ గా పని చేశారని ఎస్పీ వివరించారు. వీరిద్దరు పలు నేరాలలో నిందితులను పోలీసులు ఈ సందర్భంగా చెప్పారు. మరో వైపు తాము లొంగిపోవడానికి గల కారణాలను ఈ ఇద్దరు మావోయిస్టులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం చేశారని చెప్పారు. కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు చేయడం వల్ల మావోయిస్టుల కదలికలు పరిమితం అయ్యాయని వివరించారు. నేపథ్యంలో ప్రాణ భయం ఏర్పడిందని వివరించారు. మావోయిస్టుల పట్ల ప్రజల మద్దతు తగ్గిపోవడం కూడా ఒక కారణమన్నారు. అలాగే సిద్దాంతాలపై విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర లొంగుబాట్ల కారణంగా పార్టీ సిద్దాంతాలపై నిరాశ పెరిగిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు సీనియర్ మావోయిస్టు నేతలు మరణించడంతో తమ కార్యకలాపాల తీవ్రంగా బలహీనపడ్డాయని చెప్పారు. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఆకర్షణీయమైన లొంగుబాటు ప్రయోజనాలు - ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చామన్నారు.

# టిటిడి కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం

### గొడవలు చేయడం కాదు..ఆధారాలతో రండి

### వైసిపి సభ్యులకు హోంమంత్రి అనిత సవాల్

**అమరావతి:**టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసిపి సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్దాంతంగా అభివర్ణిం చారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయ కూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకు వచ్చి రాద్దాంతం చేస్తే కుదరదని... ఆధా రాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోం మంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండి పడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకం ణ లేని సంస్థకు జగన్ హయాంలో కాం( టాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్నిదుర్వినియోగం చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల్లాగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. మదనపల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం




**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.బ్రహ్మోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం 18 న స్వస్తి వాచనం, విష్వక్సేన ఆరాధన, సాయంత్రం మత్స్యగ్రహణం, అంకురార్పణ ఉంటుంది. 19న ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం భేరి పూజ చేపడతారు. ఫిబ్రవరి 20 న ఉదయం మత్స్యావతార అలంకారం, సాయంత్రం శేష వాహన సేవ వేదపారాయణములు. రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ, 21 న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంసవాహన సేవ,22 న శ్రీ కృష్ణాలంకార సేవ, రాత్రి పొన్న వాహనసేవ చేపడతారు.23 న ఉదయం గోవర్ధన గిరి ధారి, సాయంత్రం సింహ వాహన సేవ ఉంటుంది. 24న జగన్మోహినీ అలంకార సేవ, అశ్వ వాహనం పై రాత్రి ఎదుర్కోలు వేడుక చేస్తారు. 25న రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 26న రాత్రి 8 గంటలకు దివ్యవిమాన రథోత్సవం,27 న స్వామి వారి చక్రతీర్థ స్నానం.ఫిబ్రవరి 28 న గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకున్నారు.

### క్యాతన్‌పల్లిలో అసలు సమస్య బాల్క సుమనే

**మంచిర్యాల:** బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ తీరుపై తెలంగాణ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమన్ తమపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఇదేం పద్ధతని.. ఈ విషయంలో బాల్క సుమన్‌ని హరీశ్‌రావు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. బుధవారం క్యాతనపల్లిలో మీడియాతో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. క్యాతనప్లలెలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. సుమన్ దౌర్జన్యం అందరూ చూశారన్నారు. సుమన్ ఆరోపణలన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. ఆయన రెచ్చగొట్టి డ్రామాలు చేస్తున్నారని ఆగ్రహించారు. మొదటిరోజు కోరం లేకపోవడంతో క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికని వాయిదా వేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రెండోరోజు బయటి వాళ్లు వచ్చి గొడవ చేశారని చెప్పుకొచ్చారు. అనవసర గొడవ కారణంగా రెండోరోజు వాయిదా పడిందని అన్నారు. ఎన్నిక ప్రాసెస్‌ను తాము అడ్డుకోలేదని స్పష్టం చేశారు. బాల్కసుమన్ తమ మీద రాళ్లు విసిరారని, దాడి చేశారని ఆరోపణలు చేశారు. రెండురోజులుగా సుమన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో చెన్నూరు, క్యాతనప్లలెలో సరిగా ఎన్నికలు జరగలేదని, గుండాయిజంతో మున్సిపల్ ఎన్నికలు ఏకగ్రీవం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు క్యాంపు పెట్టుకుంటే ఎక్కడైనా తాము గొడవ చేశామా అని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రశ్నల వర్షం కురిపించారు. తాము ఎలాంటి అధికార దుర్వినియోగం చేయలేదని తేల్చిచెప్పారు. మంత్రి, ఎంపీ కార్లపై రాళ్లు విసరడం సరైనదైనా అని నిలదీశారు. తమపై దాడిని ఖండిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయినా బాధలో బాల్కసుమన్ తమపై ఫ్రస్టేషన్ చూపుతున్నారని ౕ÷ర్ అయ్యారు. హరీశ్‌రావుకు ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే సుమన్ తమపై చేసిన దాడిని ఖండించాలని అన్నారు. తాము చెన్నూరులో ఏరోజు బీఆర్ఎస్‌పై దాడి చేయలేదని... ఎవరినీ అరెస్ట్ చేయలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

### తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

**హైదరాబాద్/అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహా ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ-మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి. ఆ జాబితాలో నాంపల్లి కోర్టు సైతం ఉంది. మధ్యాహ్నం 12.05 గంటలకు కోర్టుల్లో బాంబు పేలుతుందంటూ ఈ మెయిల్‌లో అగంతకులు పేర్కొన్నారు. దాంతో కోర్టులోని సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే కరీంనగర్ కోర్టులో సైతం తనిఖీలు కొనసాగుతున్నాయి. గతంలో సైతం ఇదే తరహాలో కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే మళ్లీ అలాగే బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. దాంతో కోర్టుల్లో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి.

### క్యాతనపల్లిలో కొనసాగిన బంద్

**మంచిర్యాల:**క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్‌లో ఆడబిడ్డలపై మీద కాంగ్రెస్ దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్, సీపీఐ ఆధ్వర్యంలో బంద్ కొనసాగుతోంది. మున్సిపాలిటీలోని వ్యాపారులు, వివిధ సంఘాలు, ప్రజలు ప్రజా తీర్పుకు మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొన్నారు. బంద్ సందర్భంగా మున్సిపాలిటీలో భారీగా పోలీసులు మోహరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యను హౌస్ అరెస్టు చేశారు. ఇక నిన్న మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పోలీసు సిబ్బందిపై దాడి చేశారని బాల్క సుమన్‌పై కేసు నమోదుచేశారు. ఈ నేపథ్యంలో బాల్క సుమన్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు ఆయన ఇంటి ముందు చేరుకున్నారు.

# పదునెక్కిన బంధం

అంతర్జాతీయంగా అవాంతరాలు ఎదురైన ప్రతి సందర్భంలోనూ మనకు అండగా నిలబడిన ఫ్రాన్స్‌తో మన అనుబంధం మరింత బలపడింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ భారత పర్యటన సందర్భంగా రక్షణ, ఆరోగ్యం, అత్యంతాధునాతన సాంకేతికత, సంప్రదాయేతర ఇంధన వనరులు, అరుదైన ఖనిజాలు సహా పలు అంశాల్లో ఇరు దేశాలకూ లబ్ధి చేకూర్చే 21 ఒప్పందాలపై మంగళవారం సంతకాలు కావటంతోపాటు ఇప్పుడున్న ద్వైపాక్షిక బంధాన్ని ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యానికి విస్తరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, మెక్రాన్‌లు నిర్ణయించటం చరిత్రాత్మకం. పరస్పర గౌరవం, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ఉంటే దేశాల మధ్య స్నేహం చిగురించటం, విస్తరించటం కష్టమేమీ కాదు. కానీ చుట్టూ గడ్డు పరిస్థితులున్నా, అనిశ్చితి ఆవరించినా కూడా ఆ బంధం మరింత దృఢపడటం గొప్ప విషయం. మోదీ అన్నట్టు ఇరు దేశాల మధ్యా దశాబ్దాలుగా ఉన్న 'సరిహద్దులు లేని' చెలిమి వల్లనే ఇదంతా సాధ్యమైంది. 1988లో పోఖ్రాన్‌లో అప్పటి వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అణుపరీక్ష నిర్వహించినప్పుడు ఏం జరిగిందో అందరికీ గుర్తుంది. అప్పటికే తమ అమ్ములపొదిలో వందల సంఖ్యలో అణుబాంబులు పెట్టుకున్న అమెరికా, బ్రిటన్, చైనా తదితర దేశాలన్నీ మనపై విరుచుకుపడ్డాయి. సుద్దులు చెప్పేందుకు సిద్ధమయ్యాయి. యూరోపియన్ యూనియన్ (ఈయూ) శిఖరాగ్ర సదస్సు ఆంక్షలు విధించేందుకు సిద్ధమైంది. అప్పుడు భారత్‌ను గట్టిగా సమర్థించి, ఆంక్షలు విధించే తీర్మానాన్ని 'వీటో' చేస్తామని ఫ్రాన్స్ హెచ్చరించటంతో అది కాస్తా సద్దుమణిగింది. ఆ తర్వాత కూడా అణు రియాక్టర్ల సాంకేతికత మొదలు అధునాతన ఆయుధాలు అందించటం వరకూ ఆ దేశం మనకెంతో తోడ్పాటునందించింది. ప్రపంచ దేశాలను బతిమాలి, ఒత్తిడి తెచ్చి మూడు దశాబ్దాల క్రితం తానే తీసు కొచ్చిన ప్రపంచీకరణ విధానాలకు హఠాత్తుగా తిలోదకాలిచ్చిన అమెరికా... ఇప్పుడు ఒంటెత్తు పోకడలతో, బెదిరింపులతో, దబాయింపులతో అందరినీ పాదాక్రాంతం చేసుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ దౌత్య సంప్రదాయాలకూ, మర్యాదలకూ ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెల్లుచీటీ ఇచ్చారు. ఈ కల్లోల స్థితిలో భారత్‌--ఫ్రాన్స్‌ల మధ్య ఇప్పుడు కుదిరిన ఒప్పందాలు ఏదోమేర సుస్థిరత ఏర్పడటానికి దోహద పడతాయి. వర్తమాన ప్రపంచ పరిణామాలపై ఇరు దేశాల వైఖరులూ ఒకటే. అన్ని దేశాలూ నిబంధనలకు కట్టుబడి ఉన్నప్పుడే అందరూ సమానంగా అభివృద్ధి సాధించగల మెరుగైన ప్రపంచం ఏర్పడుతుందని రెండు దేశాలూ విశ్వసిస్తాయి. ఇలాంటి సారూప్యతల కారణంగానే ప్రగాఢమైన సాన్నిహిత్యం సాధ్యమైంది. మన రక్షణ కొనుగోళ్లలో రష్యా తర్వాత ఫ్రాన్స్‌దే రెండో స్థానం. ఆ రంగంలో మనం స్వావలంబన సాధించాలనీ, విదేశాలపై ఆధారపడటం తగ్గాలనీ అందరూ కోరుకుంటున్నదే. కానీ ఈలోగా మన భద్రతకూ, రక్షణకూ విశ్వసించదగ్గ భాగస్వాములు ఎంతో అవసరం. రష్యాతోపాటు ఫ్రాన్స్ దాన్ని నెరవేర్చగలుగుతోంది. మన వైమానిక దళానికీ, నావికాదళానికీ మరిన్ని రఫేల్ యుద్ధ విమానాల కోసం మనం ఒప్పందం కుదుర్చుకోగా, వాటిలో కొన్నిటిని ఇక్కడే ఉత్పత్తి చేసేందుకు ఫ్రాన్స్ అంగీకరించింది. అలాగే ఎవరెస్టు శిఖరం కన్నా ఎత్తులో ఎగిరే ఎయిర్‌బస్ హెచ్ 125 హెలికాప్టర్ల తయారీ సైతం మొదలైంది. వాటిని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తామని మోదీ ప్రకటించారు. ప్రపంచం తూర్పు, పడమరలుగా... ఉత్తర, దక్షిణాలుగా విడివడి ఉంది. మనం పాశ్చాత్య దేశాలుగా పిలుచుకునే వాటిలో సైతం భిన్న ధోరణులు కనబడుతున్నాయి. ఇలాంటి ప్రపంచంలో పరస్పర సహకారం, గౌరవం, ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటే ఏ రెండు పక్షాల మధ్యనైనా అవగాహన కష్టం కాదని ఇప్పుడు ఫ్రాన్స్‌తో కుదిరిన ఒప్పందాలైనా, ఇంత క్రితం బ్రిటన్, ఈయూలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలైనా రుజువు చేశాయి. ఎప్పటికీ ఏకధ్రువ ప్రపంచమే కొనసాగాలనీ, తమ ఆధిపత్యమే శాశ్వతంగా వర్ధిల్లాలనీ, అన్యులెవరూ ఎదగరాదనీ భావిస్తున్న అమెరికా... బహుళ ధ్రువ ప్రపంచం తన కళ్లముందే నిర్మాణమవుతున్న వైనాన్ని ఇకనైనా గ్రహించటం మంచిది.

## నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు. సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లక్ష్మిగూడలో చదరపు గజం రూ.51 వేలు

**హైదరాబాద్:** రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మిగూడలోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన లభించింది. ఇక్కడి 14 ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు ఈ నెల 2 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా బుధవారం నాడు నిర్వహించిన వేలం పాటలో 49 మంది కొనుగోలుదారులు పాల్గొనగా ప్లాట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. ఈ భూముల చదరపు గజానికి రూ. 32 వేల ను కనీస ధరగా నిర్ధారించగా, వేలం పాటలో గరిష్టంగా చదరపు గజం రూ.51 వేలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 14 ప్లాట్ల విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల మేర ఆదాయం వచ్చిందని ఆయన వివరించారు. హోసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జుక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించిన ఈ భూముల విక్రయాల్లో అతి తక్కువగా చదరపు గజానికి రూ.36 వేల ధర పలకగా, సగటున చదరపు గజం భూమి రూ. 44,285 ధర పలికింది.

## విభజనతో 80వేల కోట్లు రావాల్సి ఉంది

**రాజమండ్రి:** రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రావాల్సిన రూ.80 వేల కోట్ల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఉండవల్లి అరుణ్ కుమార్ సూచించారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా కూడా విభజన హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు.రాజమండ్రిలో బుధవారం మీడియాతో ఉండవల్లి మాట్లాడారు. విభజన వల్ల ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడటానికి సుప్రీంకోర్టులో ఓ అడ్వొకేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయటం మంచిది కాదన్నారు. లడ్డూ కల్తీ చేసిన వారిపై సిట్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఉన్న హెరిటేజ్, భారతి సిమెంట్స్ ప్రధాన కార్యాలయాలను అమరావతికి తీసుకురావాలని సూచించారు. వైసీపీ తరహాలోనే కూటమి ప్రభుత్వం కూడా కక్ష సాధింపు చర్యలకు వెళ్లకూడదని హితవు పలికారు. చంద్రబాబును జైల్లో పెట్టడం వల్ల జగన్‌కు నష్టమే జరిగిందని.. వైసీపీ నేతలను జైల్లో పెడితే చంద్రబాబుకు కూడా నష్టమే జరుగుతుందని చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను ఇబ్బందులకు గురి చేయటాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఉండవల్లి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్‌పై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. కర్నూలు కోవాబన్ వలీకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. బీజేపీ అలయన్స్‌లో ఉండి ముస్లింకి లోకేశ్ అండగా నిలవడంపై అభినందించాలని పేర్కొన్నారు.

## బహుళ ప్రయోజనాల సూక్ష్మ సేద్యం..

### రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలు

### అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ:** సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, అధిక దిగుబడులు సాధించడం వంటి బహుళ ప్రయోజనాలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. లెక్టర్ లక్ష్మీశ బుధవారం తిరువూరు ఆర్డీవో కె.మాధురి, అధికారులతో కలిసి ఎ.కొండూరు మండలం, రేపూడి గ్రామ పంట పొలాలను సందర్శించారు. సూక్ష్మ సేద్యం పథకం ద్వారా ప్రయోజనం పొందుతూ రైతు జి.విష్ణువర్ధన్‌రెడ్డి సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను, పరికరాలను పరిశీలించారు. పథకం ప్రయోజనాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో సాగునీటి యాజమాన్యం చాలా ప్రధానమైనదని.. సాగునీటి వనరుల సద్వినియోగంలో బిందు సేద్యం, తుంపర సేద్యం చాలా కీలకమైనవన్నారు. 2025-26లో 2,200 హెక్టార్లకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నామన్నారు. ఈ లక్ష్యానికి మించి కూడా 3,500 హెక్టార్ల వరకు రైతులకు ప్రయోజనం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏడు కంపెనీల ద్వారా పరికరాలు అమర్చుతున్న వివరించారు. సాగునీరు, కరెంటు వినియోగంలో 50 శాతం పొదుపుతో పాటు ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణానికి నీరు అందించడం సూక్ష్మ సేద్యంతో సాధ్యమవుతుందని.. భూసారానికి, భూ సమతుల్యతకు ఎలాంటి హానీ కలగకుండా సాగువ్యయంలో దాదాపు 40 శాతాన్ని ఈ విధానంతో ఆదా చేసుకోవచ్చున్నారు. మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, కొబ్బరి వంటి పంటలతో పాటు కూరగాయలు, పూల తోటలకు కూడా సూక్ష్మ సేద్యం బాగుంటుందన్నారు. సూక్ష్మ సేద్యం వల్ల ఎకరా మొక్కజొన్నకు దాదాపు ఏడు క్వింటాళ్ల మేర అదనపు దిగుబడి వస్తుందన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటగా మొక్కజొన్న సాగుకు ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు, ఏపీ ఎంఐపీ కార్యాలయం ద్వారా వివరాలు పొంది, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల స్థూల జోడింపు విలువ (జీవీఏ)లో వృద్ధికి సూక్ష్మ సేద్యం విధానాలు కూడా ఉపయోగపడతాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ వెంట ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని, ఉద్యానశాఖ అధికారి నరేంద్ర కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ రంగారావు, సూక్ష్మ సేద్య పథకం జిల్లా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

### ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి

### 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలోనూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలు పోటములు కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

## మక్తల్‌లో 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

### తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా కబడ్డీ పోటీలు నిర్వహణ

### క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా ఏర్పాట్లు

**హైదరాబాద్:** మక్తల్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహించాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించే కబడ్డీ పోటీల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం కప్-2026లో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. కబడ్డీ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దిశానిర్దేశర చేశారు. ఈనెల 20 నుంచి 24 వరకు కబడ్డీ పోటీలు జరుగనుండటంతో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు సీరియస్‌గా తీసుకోని పనిచేయాలని ఆదేశించారు. మక్తల్ లో నిర్వహించే కబడ్డీ పోటీలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచేలా నిర్వహణ ఉండాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం అతిథ్యం, స్టేడియం, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు 33 జిల్లాలనుంచి క్రీడాకారులు రానుండటంతో అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే వారికి వసతులు తదితర అంశాల్లో ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా చూసుకోవాలని తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులను కబడ్డీ పోటీల్లో భాగస్వాములను చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఈ కబడ్డీ పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అతిథులుగా హాజరవుతున్నారని, వారందరిని గౌరవించుకోవాలని సూచించారు. పోలీస్, స్పోర్ట్స్, శానిటరీ, మున్సిపల్, విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడూ జిల్లా ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ కబడ్డీ పోటీలను విజయవంతానికి కృషిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా కబడ్డీ పోటీలను సవాల్‌గా తీసుకోని అధికారులతో కలిసి ముందుకుపోవాలని మంత్రి చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా క్రీడల అధికారి, విద్యుత్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవో అధికారులు, మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతులు పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్యేతో టిడిపి ఎమ్మెల్యేల సరదా

**అమరావతి:** అసెంబ్లీ ఆవరణలో తెదేపా ఎమ్మెల్యేలకు వైకాపా ఎమ్మెల్యే చంద్రశేఖర్ తారసపడ్డారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు, అశోక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలను వైకాపా ఎమ్మెల్యే పలకరించారు. ఈ సందర్భంగా వీరి మధ్య సరదా చిట్‌చాట్ జరిగింది. బిల్ గేట్స్ స్థాయి తెలియకుండా విమర్శించే స్థాయికి మీ పార్టీ దిగజారిపోయిందని తెదేపా ఎమ్మెల్యేలు ఆయనను అడిగారు. అసెంబ్లీకి వచ్చి బడ్జెట్ లెక్కలు అడగకుండా.. ప్రెస్‌మీట్ పెట్టి బిల్‌గేట్స్ టీ, కాఫీ ఖర్చులంటూ నవ్వులపాలయ్యారుగా.. అని ఎంఎస్ రాజు ఎద్దేవా చేశారు. అన్నీ తెలిసే నన్ను ఆడుకుంటున్నారుగా... మీకో నమస్కారం అంటూ చంద్రశేఖర్ అక్కడి నుంచి నవ్వుకుంటూ వెళ్లిపోయారు.

## మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో సినీనటుడు, మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబీయూ) ఛాన్సలర్ మోహన్‌బాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని ఆయన చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. అనుబంధ పిటిషన్‌ను కొట్టేసింది. కిడ్నాప్‌నకు ముందు, తర్వాత వర్సిటీ పీఆర్వో సతీష్‌తో మోహన్‌బాబు మాట్లాడారని, మెసేజ్‌లు పంచుకున్నారని పోలీసులు చెబుతున్న విషయాన్ని గుర్తుచేసింది. ప్రధాన వ్యాజ్యంపై లోతైన విచారణ జరుపుతామంటూ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మార్చి 3కు వాయిదా వేశారు. ఇద్దరు విద్యార్థుల కిడ్నాప్ వ్యవహారంలో మోహన్ బాబు ప్రత్యక్ష ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే బౌన్సర్లను అరెస్ట్ చేశారు.

## వేగంగా అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

**మెదక్:** మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ బట్టల షాపు యజమాని వనపర్తి రోహిత్ గుప్తా (50) గా గుర్తించారు. క్షతగాత్రుడిని ఎల్లారెడ్డికి చెందిన విజయ్‌గా గుర్తించారు. వీరు విజయవాడకు వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.యాక్సిడెంట్ గురించి సమాచారం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## చిన్నారి హత్యకేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య

**అన్నమయ్య:** మదనపల్లిలో ఏడేళ్ల చిన్నారి దారుణ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కులవర్ధన్ మృతదేహం కురబలకోట మండలం కనసానిపల్లె చెరువులో లభ్యమైంది. అతను ఆత్మహత్య చేసుకున్నట్లుగా గుర్తించారు. చిన్నారి హత్య కేసుపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియాతో మాట్లాడుతూ.. కురబలకోట మండలం కనసానిపల్లె చెరువులో బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని కులవర్ధన్‌గా అతని బంధువులు గుర్తించారని ఎస్పీ చెప్పారు. మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు. కులవర్ధన్ బంధువులు వచ్చిన తర్వాత పోస్టుమార్టం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. మంగళవారం కులవర్ధన్‌ను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా.. పోలీసుల నుంచి తప్పించుకుని అతడు పారిపోయాడని తెలిపారు. అతని ఆచూకీ కోసం మూడు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. బుధవారం ఉదయం చెరువులో కులవర్ధన్ మృతదేహం తేలినట్లు తెలిసిందన్నారు. ప్రాథమిక విచారణలో అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడించారు.

## హత్యకు గురైన బాలిక అంత్యక్రియలు పూర్తి

**కడప:** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో దారుణ హత్యకు గురైన బాలిక అంత్యక్రియలు కన్నీటి వీడ్కోలు మధ్య ముగిశాయి. మదనపల్లిలో ఏడేళ్ల బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ హత్యకు గురైన బాలిక అంత్యక్రియలు ఆమె స్వగ్రామమైన కడప జిల్లా వీరబల్లి మండలం రాగిమానుదిన్నెపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియలకు బంధువులు, స్థానికులు, అన్నమయ్య, కడప జిల్లాల టీడీపీ నేతలు హాజరయ్యారు. అందరూ కన్నీటితో బాలికకు చివరి వీడ్కోలు పలికారు. అంత్యక్రియలకు ముందే, ఈ కేసులో నిందితుడు కులవర్ధన్ మృతిచెందాడు. అన్నమయ్య జిల్లా కరసానివారిపల్లి చెరువులో అతడి మృతదేహం లభించింది. స్థానికుల సమాచారంతో ముదివేడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తున్నారు. బాలిక అంత్యక్రియలకు ముందే నిందితుడు కులవర్ధన్ మరణంపై మృతురాలి బంధువులు హర్షం వ్యక్తం చేశారు.


## పరిటాలలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్

**విజయవాడ:** కంచికచర్ల మండలం, పరిటాలలో ఏర్పాటుచేస్తున్న రిలయన్స్ న్యూ ఎనర్జీ - కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంటును ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం సందర్శించారు. 30 ఎకరాల విస్తీర్ణంలోని ఈ ప్లాంటును త్వరలో ముఖ్యమంత్రి ప్రారంభించే అవకాశమున్నందున ప్లాంటులో జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజుకు 22 టన్నుల సీబీజీ ఉత్పత్తి లక్ష్యంగా ఎలాంటును సిద్ధం చేస్తున్నట్లు ఎలాంటు సిబ్బంది వివరించారు. స్థానిక వ్యవసాయ వ్యర్థాలు, మునిసిపల్ ఘన వ్యర్థాలు వంటి వాటిని ఉపయోగించి పర్యావరణ హిత ఇంధనాన్ని ఉత్పత్తి చేసేందుకు ఇలాంటి ఎలాంటులు దోహదం చేస్తాయన్నారు. ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కూడా చేయూతనిస్తాయన్నారు. కర్బన ఉద్గారాలకు కళ్లెం వేయడంతో పాటు రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీబీజీ ఎలాంట్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు

**హైదరాబాద్:** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. సమాచారశాఖ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆ÷-లనైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ పక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్

# గోల్‌మాల్‌లో విలన్‌గా 'అక్షయ్'?



గతేడాది 'స్కైఫోర్స్', 'కేసరి: ఛాప్టర్ 2', 'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో పాటు పలు చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించాడు బాలీవుడ్ అగ్ర హీరో అక్షయ్ కుమార్. ఆయన తదుపరి సైఫ్ అలీఖాన్‌తో కలిసి 'హైవాన్' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఆయన ప్రతినాయక ఛాయలున్న పాత్రలో కనిపించనున్నట్లు ఎప్పట్నుంచో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై చిత్రబృందం నుంచి స్పష్టత రానప్పటికీ.. తాజాగా మరో హిందీ చిత్రంలో అక్షయ్ విలన్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. ''గోల్‌మాల్' కామెడీ ఫ్రాంచైజీలో భాగంగా 'గోల్‌మాల్ 5' సినిమా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ ప్రతినాయక పాత్ర పోషించనున్నారు. ఇందులో ఆయన పాత్ర కథని నడిపించే తీరు ఆకర్షణగా నిలుస్తాయి. మునుపటి చిత్రాలలోని కామెడీతో పోల్చితే ఇది భిన్నంగా ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణని త్వరలోనే ప్రారంభించనున్నారు''అని సన్నిహిత వర్గాల సమాచారం. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అక్షయ్ 'భూత్‌బంగ్లా', 'వెల్‌కమ్ టు ది జంగిల్' చిత్రాలతో త్వరలోనే థియేటర్లలో సందడి చేయనున్నారు.

# అందుకే నాలుగేళ్లు విరామం తీసుకున్నా: మాధవన్




విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ చెప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు.

''నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది'' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.

ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న మాధవన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలిపారు.

# అది నా వ్యక్తిగత విషయం



త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతుందంటూ నటి మృణాల్ ఠాకూర్ వరుసగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ వార్తలను మృణాల్ ఖండించింది. సిద్ధాంత్ చతుర్వేది ఆమె జంటగా నటించిన చిత్రం 'దో దివానే సెహర్ మే'. ఈ సినిమా ఈ నెల 20న విడుదల కానున్న సందర్భంగా ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో దీనిపై స్పందించింది మృణాల్. ప్రేమికుల రోజున మీ వివాహమంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వార్తలపై మీ స్పందనేంటి.. అనే ప్రశ్నకు ''నన్ను ఎవరూ పిలవలేదు ఆ పెళ్లికి. నేను ఈ రూమర్స్ అన్నీ చూస్తూ చాలా నవ్వుకుంటున్నాను. ఇలాంటివి సృష్టిస్తున్న వాళ్లందరికీ థ్యాంక్స్. మీరంతా నా కోసం ఫ్రీ పీఆర్ చేస్తున్నారు. దీనిపై నేను చెప్పాలనుకుంటున్నదేంటంటే.. మీరు అనుకుంటున్నట్లు అది నిజం కాదు. కావాలంటే ఫిబ్రవరి 14న మీరే చూస్తారు. నేను పెళ్లి చేసుకుంటే ఆ వార్తని శ్రీ గణేశుడితో పాటు అభిమానులతోనూ తప్పకుండా పంచుకుంటాన''ని మృణాల్ చెప్పుకొచ్చింది. ఇప్పుడు మీ జీవితంలో ప్రేమ ఉందా? అనే ప్రశ్నను మృణాల్ 'అది వ్యక్తిగత ప్రశ్న' అంటూ చిరునవ్వుతో దాటవేసింది.

గతంలోను మృణాల్ ఓ ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించింది. తనది దూకుడు స్వభావమని, నటించడం అతనికి ఇష్టంలేదని చెప్పడంతో బ్రేకప్ చెప్పినట్టు తెలిపింది. అతను పెరిగిన కుటుంబ వాతావరణం వల్ల తన మనస్తత్వం అలా ఉందని అతని తప్పేం లేదని.. భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారని విడిపోయామని పంచుకుంది. ఈ నిర్ణయం పట్ల తను ఏ మాత్రం బాధపడ లేదని వెల్లడించింది.



# అలాంటి వారికి నిద్ర ఎలా పడుతుంది: రకుల్ ప్రీత్ సింగ్

బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై నటీనటులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు.

''పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదు'' అని అన్నారు.

ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. తాను దుస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.

# 20ఏళ్లు గుర్తుండాలని...!



'కపుల్ ఫ్రెండ్లీ' తన కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందని హీరో సంతోశ్ శోభన్ అన్నారు. ఎంతో నిజాయతీగా రూపొందించిన ప్రేమకథా చిత్రమిదని.. ఇందులోని శివ, మిత్ర పాత్రలు అందర్నీ నవ్వించడంతో పాటు కదిలించి, ఏడిపిస్తాయని తెలిపారు. ఆయన.. మానస వారణాసి జంటగా నటించిన ఈ చిత్రాన్ని అశ్విన్ చంద్రశేఖర్ తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో పి.అజయ్ కుమార్ రాజు నిర్మించారు. ఇది ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో సంతోశ్ శోభన్ మాట్లాడుతూ.. ''నేను కావాలనే చిన్న గ్యాప్ తీసుకున్నా. ఈసారి నేను చూపించబోయే కథ ఇరవై ఏళ్ల పాటు గుర్తుండిపోవాలనుకుని ఈ సినిమా చేశా. దీంట్లో నేను శివగా కనిపిస్తా. నా పాత్ర మూడు భిన్నమైన లుక్స్‌లో కనిపిస్తుంది. మిత్ర పాత్రను మానస పోషించింది. మా రెండు పాత్రలు చెన్నైలో కలిసి చేసిన ప్రయాణం ఏ తీరం చేరిందన్నది ఆసక్తికరం'' అన్నారు.

PUBLISHED BY **G.KALPANA** AND **PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS**, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254, MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI, TELANGANA, EDITOR : **G.DAYAKAR REDDY**, **RNI :TELTEL/2022/83927,** PHONE NUMBER 9908293393,040- 45046154